
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనల వివరాలేంటి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనల వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. అలాగే దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఉన్న మెట్రో రైలు ప్రాజెక్టుల స్థితికి సంబంధించిన వివరాలు ఆరాతీశారు. గత ఐదేళ్ల కాలంలో మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ, అప్‌గ్రేడేషన్ కోసం కేటాయించిన నిధులపై ప్రశ్నించారు. అలాగే మెట్రో రైలు ప్రాజెక్టుల ద్వారా వార్షిక ప్రయాణీకుల రద్దీ, పెండింగ్‌లో ఉన్న మెట్రో రైలు ప్రాజెక్టులు, వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు సమాధా నం ఇచ్చారు. 2025లో ఆంధ్రప్రదేశ్ నగరాల కోసం సమగ్ర మొబిలిటీ ప్లాన్ తయారీకి రూ. 84.48 లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. మెట్రో ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా చూసేందుకు సంబంధిత ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన హైపవర్డ్ కమిటీ సమీక్షి స్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రత్యేక బోర్డులు చాలా మెట్రో రైలు ప్రాజెక్టులను జాయింట్ వెంచర్ స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) అమలు చేస్తున్నాయని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుల తదుపరి పురోగతిని కేంద్ర ప్రభుత్వం ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ (PRAGATI), ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ (PMG) కింద సమీక్షి స్తుందన్నారు.

## జిల్లాలో 21 బార్‌లకు లైసెన్స్

- లాటరీ విధానం ద్వారా బార్ల ఎంపిక
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన లాటరీ ప్రక్రియ
- నెల్లూరుకి 18, కావలి 2, ఆత్మకూరు 1 బార్



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో ఓపెన్ కేటగరీకి సంబంధించిన మొత్తం 21 బార్లకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయబడగా, ఈ 21బార్లకు సంబంధించి మొత్తం 87 దరఖాస్తులు, అందాయని ఈ దరఖాస్తులపై గురు వారం, నెల్లూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాలులో, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన లాటరీ విధానం ద్వారా మొత్తం 21 బార్లను కేటాయించారు. ఈ లాటరీ ప్రక్రియలో జిల్లా డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్, నెల్లూరు జిల్లా ఎమ్ శంకరయ్య, సహాయ కమిషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ పి. దయా సాగర్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఏ. శ్రీనివాసులు నాయుడు, సహాయ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, సహాయ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) జగదీశ్వర రెడ్డి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ లాటరీ ద్వారా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 బార్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 10,12,50,000 లైసెన్స్ ఫీజుతో కేటాయించబడినవని, కావలి మున్సిపాలిటీ పరిధిలోని 2 బార్లు, రూ. 82,50,000 లైసెన్స్ ఫీజుతో కేటాయించబడినవని ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 1 బార్, రూ. 26,25,000 లైసెన్స్ ఫీజుతో కేటాయించబడినది. లాటరీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించడం జరిగిందని, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్




**గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 66 మందికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ 66 చెక్కులు, 36 లక్షలు 43 వేల 323 రూపాయల సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక్కరికి కూడా సీఎం సహాయనిధి రాలేదని గుర్తు చేశారు. మండల నాయకులు తమ ప్రాంతంలో ఎవరైనా పేద ప్రజలు ఆరోగ్య నిమిత్త ఇబ్బంది పడుతుంటే వారిని గుర్తించి తెలియజేయాలని పార్టీలకతీతంగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు, వాటంబేడు శివ కుమార్, చిన్న వైఎస్ఆర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలు అటవీ అధికారులకు అప్పగింత



**ఉదయగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని ఆర్లపడియా అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఎర్ర చందనంతో పాటు వాహనాలు మొబైల్ ఫోన్లు పోలీసులు పట్టుకున్నట్లు విషయం తెలిసిందే. గత నెల 20వ తేదీన ఎర్ర చందనం తరలింపు విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎస్పై కర్నాటి ఇంద్రసేనారెడ్డి గురువారం పట్టుబడిన 438 కేజీల ఎర్రచందనం దుంగలను అటవీశాఖ అధికారులకు అప్పగించారు

## ప్రయోగ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్ఐఓ వరప్రసాద్



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త- విద్య** జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్ ప్రయోగ పరీక్షా కేంద్రాలను గురువారం ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ) టి.వరప్రసాద్‌రావు తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉదయం జరిగిన పరీక్షల్లో 2019 మంది హాజరు కావాల్సి ఉండగా 2064 మంది హాజరు అయ్యారని, 27మంది గైర్హాజరైయ్యారన్నారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో 2191మంది హాజరు కావాల్సి ఉండగా 2151 మంది హాజరు అయ్యారని, 40మంది గైర్హాజరైయ్యారన్నారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్నీ కేంద్రాల్లో బోర్డు నిబంధనల మేరకు సిసి కెమెరాలను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలను పాల్పడినా క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆయన కోరారు. కాగా 5 పరీక్షా కేంద్రాలను ఆర్ఐఓ, 10 కేంద్రాలను పరీక్షల నిర్వహణ కమిటి సభ్యులు, 14 కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీచేయటం జరిగింది.

## కండలేరులో 58.260 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),ఫిబ్రవరి5 పభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయానికి 58.260 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇఅనీల్‌కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీరుజలాశయం లోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1540 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1940 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## పరిశ్రమలలో ప్రమాదాలు జరిగిన వెంటనే ముందస్తు సమాచారం తప్పనిసరి

- జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి క్రైసిస్ గ్రూప్ చైర్మన్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** పరిశ్రమల నిర్వహణలోఇబ్బందికర,ఏదైనా ప్రా ణాంతకమైన సమస్యలు ఉత్పన్నమైన వెంటనే సదరు విషయాన్ని అధికారులు విధిగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యలయంలోని యస్.ఆర్.సంకరన్ విడియో కాన్ఫరెన్సు హాలులో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆద్వర్యములో జిల్లా స్థాయి క్రైసిస్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి క్రైసిస్ గ్రూప్ చైర్మన్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు జరిగిన వెంటనే ముందస్తు సమాచారం తెలియ చేయడం చాలా ముఖ్య మైనదని, అంతేకాకుండా నిపుణల సలహాలు చాల అవసరమని అన్నారు. ఖచ్చితమైన ప్రమాద కారణా లు తెలుసుకోవడంతో పాటు తగు నివారణ, సమస్య ప్రభలం కాకుండా చూడాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు యస్ఓపి (స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం) ఉండాలన్నారు. అంతే కాకుండా యన్డి ఆర్యఫ్, యస్డిఆర్యఫ్, అగ్నిమాపక కోస్ట్ గా ర్డులకు సమాచరం తెలియచేయాలని అన్నారు. వైద్యఆరోగ్య శాఖ వారు ముందస్తుగా సుమారు 50 లేదా 100 మందికి సరిపడే విధంగా అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాల న్నారు. సమయానికి అన్ని రకాల సేవలు అందాల న్నారు. అవసరమైతే జిల్లా స్థాయి పరిశ్రమల పరిరక్షణ కమిటిలను ఏర్పాటు చేయా లన్నారు. జిల్లా స్థాయి క్రైసిస్ గ్రూప్‌లో చర్మన్‌గా జిల్లా కలెక్టర్, మెంబర్ సెక్రటరీగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్, వైద్య ఆరోగ్య శాఖ, పో లీస్, అగ్నిమాపక, మునిసిపల్ కమీషనర్, ఇతర శాఖల అధికారులు మెంబర్లుగా ఉంటారన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్‌ఫ్యాక్టరీస్ ఈశ్వర్ చంద్, పోలి స్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయశాఖ, వివిధ పరిశ్రమల రక్షణ అధికారులు పాల్గొన్నారు.

## జిఎస్టి ఆదాయం పెంపునకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్య ఆదాయ వనరుగా ఉన్న జిఎస్టి వసూళ్లను పెంచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో కమర్షియల్ టాక్స్ శాఖతో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. తొలుత జాయింట్ కమిషనర్ (స్టేట్ టాక్స్) వై. కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పన్ను వసూళ్ల పురోగతిని వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదు కాని వ్యాపార సంస్థలను గుర్తించి జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, పన్ను ఎగవేతను అరికట్టేందుకు శాఖల మధ్య సమాచారాన్ని క్రమం తప్పకుండా పంచుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల సమయంలో జిఎస్టి, టిడిఎస్ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని, రూ.2.5 లక్షలకు పైబడిన సరఫరా ఒప్పందాలపై జిఎస్టిఆర్ 7 ద్వారా టిడిఎస్ చెల్లింపులు చేయాలని ఆదేశించారు. పన్ను ఎగవేతదారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పన్ను బకాయిల వసూళ్లకు సంబంధించి బకాయిదారుల ఆస్తుల వివరాలను కమర్షియల్ టాక్స్ శాఖకు అందించాలని, పన్ను ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రానైట్ తదితర సరుకుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రవాణా, మైనింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంట్రాక్టర్లు డీజిల్‌ను స్థానికంగా కొనుగోలు చేయడం ద్వారా రాష్ట్రానికి పన్ను ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా రూ.10 లక్షల వార్షిక టర్నోవర్ దాటిన వ్యాపార సంస్థలు, డాక్టర్లు, ఆర్కిటెక్ట్ వంటి నిపుణులు ప్రొఫెషన్ టాక్స్ చట్టం కింద పన్ను చెల్లించాలని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ (స్టేట్ టాక్స్) వై. కిరణ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ఎం. సత్య ప్రకాష్, ఏఎస్ పి దీక్ష, మున్సిపల్ కమిషనర్ నందన్, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్, డిటిసి చందర్, డిపిఓ వసుమతి, డిఇఓ బాలాజీ రావు, కమర్షియల్ టాక్స్ అధికారులు గోపీచంద్, సోమ సుందర ప్రసాద్, గౌస్ పీర, వరప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలి

- అభివృద్ధి మెటీరియల్ కాంపోనెంట్ పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై సమీక్ష
- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అడిషనల్ కమిషనర్ ఎం. శివ ప్రసాద్




**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** ఉపాధి హామీ పథకంతో అనుసంధానంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రత్యేకతతో పూర్తి చేసి, ఆయా వసతులను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అడిషనల్ కమిషనర్ ఎం శివ ప్రసాద్ అధికారులకు, సిబ్బందికి పిలుపుని చ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలోని 723 గ్రామపంచాయతీలలో అనుసంధానంతో చేపట్టిన అభివృద్ధి మెటీరియల్ కాంపోనెంట్ పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.80 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన అన్ని పనులను మార్చి 31లోగా పూర్తి చేసి, సంబంధిత బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 అభివృద్ధి పనులు పురోగతిలో ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యాన ప్లాంటేషన్, గృహ నిర్మాణ పనులు మినహా మొత్తం 14,175 పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా పెండింగ్ పనులు, సాంకేతిక సమస్యలపై కూడా సమీక్ష చేపట్టారు. పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో ఆస్తుల సృష్టి లక్ష్యంగా వికసిత్ భారత్ జీ-రామ్-జీ పథకాన్ని నరేగా మాదిరిగానే సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ జీవికా మిషన్ (గ్రామీణ్) - జీ రామ్ జీ పథకంపై ప్రజలకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి గంగాభవాని, పంచాయతీరాజ్ ఎస్సీ కోటేశ్వరరావు, డ్వామా ఏపీడీ స్వారూప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు



**వెంకటాచలం ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** సీఎస్ఆర్ నిధులతో అవసరమైన సౌకర్యాల కల్పన పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిఅందరి సహకారంతోనే వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపుప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డినేషనల్ హెల్త్ మిషన్ నుంచి 84.29 శాతం స్కోరుతో క్వాలిటీ సర్టిఫికేషన్ పొందిన నేపథ్యంలో వైద్యాధికారులతో పాటు ఆస్పత్రి కమిటీ సభ్యులకు అభినందన..సత్కారం వైద్యాధికారులు, కమిటీ సభ్యులతో సమావేశమై ఇంకా కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా అవసరమైన సౌకర్యాలన్నీ కల్పిస్తామని హామీ మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్‌మన సామాజిక ఆరోగ్య కేంద్రం జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందడం ఆనందదాయకం రాష్ట్రంలో రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఆ గుర్తింపు పొందితే...వాటిలో వెంకటాచలం ఒకటి గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని వసతులతో నిర్మించాంకూటమి ప్రభుత్వం వచ్చాక సీఎస్ఆర్ నిధులతో అవసరమైన వసతులు కల్పిస్తున్నాం..సుమారు రూ.70 లక్షలతో కంప్యూటర్లు, జనరేటర్లు, ఏసీలు, ఆర్వో వాటర్ ప్లాంటు తదితర సౌకర్యాలు అందించాం వైద్యాధికారి డాక్టర్ పరశురామ్ తో పాటు ఇతర వైద్యాధికారులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనితా తదితరులు అంకితభావంతో పనిచేసి మంచిపేరు తెచ్చారు పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు సీఎస్ఆర్ నిధులతో అవసరమైన సౌకర్యాలు కల్పించాం రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మనకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు ప్రభుత్వం ఐదు బెడ్లతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తే, కంపెనీ సీఎస్ఆర్ నిధులతో మరో మూడు బెడ్లు ఏర్పాటు చేశాంఏడు మండలాల ప్రజలకు పొదలకూరు డయాలసిస్ సెంటర్ ఎంతో ఉపయోగకరంగా మారిందిప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు అవసరమైన పరికరాలను కూడా అందించబోతున్నాంలీనిలి కంపెనీ సహకారంతో ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంలో రూ.20 కోట్లతో ఆస్పత్రి, నర్సింగ్ స్కూలు నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేశాం20 బెడ్లతో ప్రారంభించే ఈ ఆస్పత్రిని 50 బెడ్ల స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నాం పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయి...అందరూ సద్వినియోగం

## చెన్నూరురోడ్డు మాస్టర్ ప్లాన్‌లో వద్దు

బుచ్చిలో ట్రాపిక్ సమస్య తగ్గాలంటే బైపాస్‌రోడ్డు వేయండి
కమీషనర్‌కి చెన్నూరు రోడ్డు వ్యాపారస్తుల వినతి



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** చెన్నూరు రోడ్డును మాస్టర్ ప్లాన్‌లో తొలగించాలని బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డు వ్యాపారస్తులు కమీషనర్ బాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో ట్రాఫిక్ సమస్య తగ్గాలంటే బైపాస్‌రోడ్డు వేయాలని వ్యాపారస్తులు కోరారు. గత మూడు సంవత్సరాల క్రితం చెన్నూరురోడ్డులో ఆక్రమణల తొలగింపులో ప్రతి ఒక్కరు నష్టపోయామని అన్నారు. చెన్నూరు రోడ్డు ఎంట్రన్స్‌లో ,ముంబాయి రహదారిలో ఆటోలు తొలగించి, బస్సులు ఆర్టీసి బస్టాండ్‌లో ఆగే విధంగా చేస్తే 70 శాతం ట్రాపిక్ తగ్గిపోతుందని వ్యాపారస్తులు స్పష్టం చేశారు. గతంలో నెల్లూరు ట్రంకురోడ్డులో ట్రాపిక్ సమస్య తీవ్రంగా వుంటే బైపాస్‌రోడ్డు వేయడంతో ఆ సమస్య తగ్గిపోయిందని వ్యాపారస్తులు గుర్తు చేశారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెంకి కూడా బైపాస్‌రోడ్డు వేస్తే పెద్దపెద్ద వాహనాలంతా బైపాస్‌రోడ్డు గుండా వెళ్ళిపోతాయని గ్రామం కూడా అభివృద్ధి చెందుతుందని వారు స్పష్టం చేశారు. అయితే కమీషనర్ బాలకృష్ణా మాట్లాడుతు మరో 15 సంవత్సరాలకు బుచ్చి ట్రాపిక్ పెద్దఎత్తున పెరుగే అవకాశం వున్నందువల్ల రోడ్డన్ని వెడల్పు చేస్తే బాగుంటుందని మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని అన్నారు. చెన్నూరు రోడ్డు 80 అడుగుల నుండి 60 అడుగులకు తగ్గించడం జరి గిందని అందుకు కొంతమంది అంగీకరించారని చెప్పాగా. వ్యా పారస్తులందరు మేము ఎవ్వరు 60 అడుగులకు అంగీకరించ లేదని అన్నారు. చెన్నూరు రోడ్డులో60 అడుగులు తీసుకున్నా అ నేక మంది పూర్తి స్ధాయిలో నష్టపోతా రాని అన్నారు. చిన్న చిన్న దుకాణాలు అసలు ఉండవని స్పష్టం చేశారు. చెన్నూరురోడ్డుకి ప్రత్నామ్నయ మార్గాలు అభివృద్ధి చేయండని




వ్యాపారస్తులు కోరారు. బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధి చెందాలన్నా, ట్రాపిక్ సమస్య తగ్గాలన్నా బుచ్చి టౌన్‌కి కొంచం దూరంలో రైతులకు ఇబ్బంది లేకుండా బైపాస్ వేయాలని అందరు ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీకి బైపాస్‌రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరారు. బైపాస్‌రోడ్డు వేస్తే బుచ్చిటౌన్ లో ట్రాపిక్ తగ్గుతుంది .అలాగే యాక్సిడెంట్‌లు తగ్గుతాయి. బుచ్చి మున్సిపాల్టీ బాగా విస్తరించి అభివృద్ధి చెందుతుంది.



## వెంకన్నపాలెంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై సీపీఎం ఆందోళన



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** మండలంలోని వెంకన్నపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 286లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్వా హేచరీ నిర్వాహకులు బహిరంగంగా ఆక్రమించి పక్కా కట్టడాలు నిర్మించి రోడ్డును కూడా అక్రమంగా ఆక్రమించారని సీపీఎం నాయకులు ఆరోపించారు. ఈ అక్రమాలపై సంబంధిత అధికారులు స్పందించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం సీపీఎం నేతలు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో యూనియన్ నాయకులు మారు బోయిన రాజా మాట్లాడుతూ, పేద వర్గాలు చిన్న గుడిసెలు వేసుకుంటే వెంటనే చర్యలు తీసుకునే అధికారులు, పెద్ద స్థాయిలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై మాత్రం మౌనంగా ఉండటం తీవ్రంగా ఖండనీయమని వ్యాఖ్యానించారు. ప్రతి కట్టడానికీ పంచాయతీ అనుమతులు తప్పనిసరి అయినప్పటికీ, అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. నిత్యం ఆ మార్గంలో ప్రయాణించే రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఈ పరిస్థితిని చూస్తూనే స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని సీపీఎం నేతలు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వెనుక ప్రలోభాల పాత్ర ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని, అలాగే అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో పట్టాలు పంపిణీ చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వెంకన్నపాలెం గ్రామ పరిధిలో జరిగిన అక్రమ కట్టడాల అంశంపై మండల తహసిల్దార్‌కు సీపీఎం నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వెలుగు కార్యాలయంలో వీఓఏలకు, సీసిలకు శిక్షణ



**సంగం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** సంగం వెలుగు కార్యాలయంలో వీఓఏలకు ,సిసిలకు ఏపిఎం రవిశంకర్‌రెడ్డి నేతృత్వంలో శిక్షణా కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్య క్రమం మండల సమాఖ్య విజన్ బిల్డింగ్‌పై నిర్వహి ంచారు. మహిళా కుటుంబసభ్యులు, కుటుంబం అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యాలను కలిగి ఉండాలని ఆయన సూచి ంచారు. ఆరో గ్యం ,విద్య,వ్యవసాయం వంటి 8 ముఖ్యఅంశాల్లో మార్పురావాలని పిలుపు నిచ్చారు.గ్రామణ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు,సిసిలు పాల్గోన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతుల్లోనే కొనసాగించాలి



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని సి.పి.ఎం డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టిపి గూడూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి, ఉపాధిని దెబ్బతీసే కొత్త చట్టాన్ని రద్దు చేయాలి, పని హక్కును కాపాడుకుందాం అంటూ సి.పి.ఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, టి.పి.గూడూరు సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్యయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి చింతా రామసుబ్బయ్య మాట్లాడుతూ 2005లో వామపక్ష పార్టీల కృషితో గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించేందుకు ఈ చట్టం అమలులోకి వచ్చిందని, మోడీ ప్రభుత్వం దీనిని రద్దు చేసి "విబిజీ రాంజీ స్కీం పేరిట కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కొత్త చట్టం రాష్ట్రాలకు భారం, కార్పొరేట్లకు లాభమని పేర్కొంటూ వెంటనే రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ, రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను వ్యవసాయ, కార్మిక, రైతు, మహిళా సంఘాలు ఇతర ప్రజాసంఘాలు ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్ (ఎం.ఆర్.ఓ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో సి.పి.ఎం టి.పి.గూడూరు మండల నాయకులు బండి శౌరి, మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, కందిపాటి రమణమ్మ, ప్రభావతమ్మ, వీరయ్య, ఉపాధి హామీ కూలీలు, పాపిరెడ్డిపాలెం భూ పోరాట రైతులు, ప్రజలు మరియు సి.పి.ఎం పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెరేడ్ గ్రౌండ్స్‌లో సాగునీటి సంఘాల అధ్యక్షుల సదస్సు



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర సాగునీటి రంగ అభివృద్ధి లక్ష్యంగా నేడు హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సాగునీటి సంఘాల అధ్యక్షుల సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో గత 18 నెలల పాలనలో సాధించిన ప్రగతి, అలాగే భవిష్యత్తు సాగునీటి ప్రణాళికలపై ముఖ్యమంత్రి విస్తృతంగా వివరించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం నుంచి మండల సాగునీటి సంఘం అధ్యక్షులు హాజరై, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సాగునీటి అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పొందారు. సదస్సులో తోటపల్లి గూడూరు సాగునీటి సంఘం కెనాల్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,ఈదూరు బాబు నాయుడు, గుడ్లూరు గోపాల్ నాయుడు, ముత్యాల శ్రీనివాసులు, చింతా సీతారామయ్యతో పాటుగా ఇతర మండలాల సాగునీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నీటి వనరుల సమర్థవంతమైన వినియోగం, కాలువల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సదస్సు రైతాంగానికి మేలు చేసే దిశగా కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచిందని పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

## జాతీయబంగారు పతకం విజేతకు సన్మానం



**ఆత్మకూరు, ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణానికి చెందిన 7వ తరగతి విద్యార్థి సయ్యద్ మొహిద్దీన్ ఖాదరి పెన్కాక్ సిలాట్ అనే యుద్ధ కళ పోటీలో నేషనల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొని జాతీయ స్థాయిలో బంగారుపతకం సాధించిన విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని గురువారం సయ్యద్ మొహిద్దీన్‌ఖాదరిని వారి కుటుంబ సభ్యులను తన కార్యాలయానికి ఆహ్వానించి అభినందించి ఘనంగా సన్మానించారు. ప్రోత్సహక బహుమతిని అందజేశారు. వీరితోపాటు వీరి కోచ్ సాయిని విద్యార్థి తల్లిదండ్రులు సయ్యద్‌జలీల్, సయ్యద్ ఆయిషాబేగం, ఈ విద్యార్థి చదివే మేధాస్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్యను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఆర్‌డిఒ బి.పావని మాట్లాడుతూఎంతో కష్టతరమైన వైవిధ్యమైన యుద్ధకళ పోటీలోజాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం ఆత్మకూరుకు గర్వకారణమన్నారు. ఇటువంటి పతకాలను మరిన్ని సాధించి ఆత్మకూరుకు, నెల్లూరుజిల్లాకు , ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తేవాలన్నారు. తమను అభినందించిన ఆర్‌డిఒను విద్యార్థి తల్లిదండ్రులు సత్కరించారు. తండ్రి జలీల్ , పాఠశాల సిబ్బంది ఇందిర, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో కొండంత శక్తి మహిళలకు అవగాహన పెంపొందించేలా కార్యచరణ సిఐ కిషోర్‌బాబు



**కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** శక్తి ఈ అస్త్రం ఫోన్‌లో ఉంటే మహిళలు నిర్భయంగా ఉండొచ్చు. ఎలాంటి కష్టం ఎదురైనా భయం లేకుండా ముందుకు సాగి పోవచ్చు. అత్యవసర సమయంలో సాయం పొందడమే కాకుండా పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫోన్‌లోనే ఫిర్యాదు చేయొ చ్చు.ఆపత్కాంలో మహి ళలు, పిల్లలకు అండగా నిలిచేందుకు శక్తి యాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసు కొచ్చింది. యాప్‌లో చిన్న బటన్ నొక్కితే చాలు పోలీసులు నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకుని తక్షణ సాయంమందిలా రూపకల్పన చేశారు. వేధిం పులు, ఇతరేత సమస్యలు ఎదురైతే ఎఫ్ఐఆర్ నమోదును ఫోన్ ద్వారా కోరవచ్చు. మహిళలు, చిన్నారులు తప్పి పోయినప్పుడు వారి వివరాలు యాప్ ద్వారా తెలియజేస్తే ఫిర్యాదుగా తీసుకుని వెతికి పెట్టి పనిని పోలీసు లు చేపడతారు.ఎన్నో ప్రయోజనాలున్న యాప్‌పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు కసరత్తు చేస్తున్నామని గూడూరు రూరల్ సిఐ కిషోర్‌బాబు ప్రభాతవార్తకు తెలిపారు.పొదుపు మహిళలు ,మహిళా పోలీసుల,సచివాలయ పోలీసులు శక్తిబృందాలు కలిసి యాప్ పై అవగాహన కల్పించేందుకు ప్రణాళిక రూపొందిచడం జరుగుతుందన్నారు. గూడూరు రూరల్ సర్కిల్ పరిధిలో కోట,చిల్లకూరు,మండలాల్లో ప్రతి రోజుకి 30 నుంచి 50 మంది విద్యార్దునుల వద్ద యాప్ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని సిఐ కిషోర్ బాబు తెలిపారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి




**గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** చిన్నతనం నుండే విద్యతో పాటు క్రీడలలో కూడా ఆసక్తి కనబరచాలని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం వెల్లడించారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని విఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహిం చారు ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్యం క్రీడ పోటీల్లో విజేతలైన వారికి ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేశారు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని చిన్నతనం నుండే క్రీడలలో ఆసక్తి కనబరచాలని సూచించారు.పాఠశాల నిర్వాహకులు నంది మండలం బాలకృష్ణం రాజు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో అంగన్‌వాడీలకు నిధులు కేటాయించలేదంటూ నిరసన



**ఉదయగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తల లీడర్ గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనాలు 26000 ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 1810 మినీ అంగన్‌వాడీ సెంట ర్లను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తల ప్రమోషన్ ఇవ్వాలని, గ్రాడ్యూటీ అమలు గైడ్ లైన్స్ పంపాలని వేతనాలతో కూడిన మెడికల్ ఇవ్వాలని అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని లబ్దిదారులకు కందిపప్పు నూనె, క్వాలిటీ పెంచాలని మెనూ ఛార్జీలు పెంచాలని ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, ప్రీ స్కూల్ పిల్ల లకు తల్లికి వందనం వర్తింపచేయలని ఐదు సంవత్సరాల పిల్లలు అందరూ అంగన్‌వాడీ సెంటర్లలో ఉండాలని, ప్రీ స్కూల్ పిల్లలకు సాయంకాలం సమయంలో స్నాక్స్ ఇవ్వాలని, తదితర అంశాలతో సీనియర్ సూపర్‌వైజర్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు.

## గుండిపోటుతో జానకిరామ్ రెడ్డి మృతి



**చిల్లకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** గూడూరు వ్యవసాయ మార్కెట్, ముత్యాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ ఎరటపల్లి జానకిరామ్ రెడ్డి గుండెపో టుతో మృతి చెందాడు. మండలంలోని వరగలి గ్రామానికి చెందిన వ్యక్తి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోను తెలుగుదేశం పార్టీ ఎన్నో కీలకమైన పదవ్ను పని చేశాడు అయితే ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ గురువారం వేకువ జమున గుండెపోటుకు గురై మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు ఈయన మృతి చెందడంతో జానకిరామ్ రెడ్డి అభిమానులు నాయకులు కుటు ంబ సభ్యులు కన్నీటి పర్యాంతం అయ్యారు. వరంగలీ గ్రామంలో విషాదఛాయలు అలముక న్నాయి .అంత్యక్రియలు శనివారం వరగలీ గ్రామంలో నిర్వహిం చనున్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతుల్లోనే కొనసాగించాలి సిపిఎం డిమాండ్



**గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** గూడూరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నెల్లూరు జిల్లా గూడూరులో గురువారం పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్ నుండి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండిపని హక్కును కాపాడుకుందాం, అంటూ వినాదాలు చేస్తూ నిరసన ర్యాలీగా బయలుదేరి గూడూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. గూడూరు సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు,పేద రైతులకు ఇతర వృత్తిదారులకు,పని కల్పించి ఆకలి చావుల నివారణకు వలసలు తగ్గించడానికి 2005లో వామపక్ష పార్టీల కృషితో ఈ పథకం అమలులోకి వచ్చిందని ఈ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ స్థానంలో విబిజీ రాంజీ స్కీం కొత్త చట్టం రాష్ట్రానికి భారం కార్పొరేట్లకు లాభం చేకూరుస్తుందని, కొత్తగా తెచ్చిన ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని, అలాగే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా మార్చి అమలు చేస్తున్నారని, కావున రద్దు చేసిన కార్మిక చట్టాలను పునర్దించాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను వ్యవసాయ, కార్మిక, రైతు, మహిళా సంఘాలు ఇతర ప్రధాన సంఘాలన్నీ ఏకమై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం గూడూరు తహసిల్దార్ ఆర్‌వి ప్రసాద్‌కు నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో గూడూరు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు టి.వెంకటరామి రెడ్డి,బి.వి రమణయ్య, అడపాల ప్రసాద్, గండికోట మధు,ఎంబేటి చంద్రయ్య, ధారా కోటేశ్వరరావు, వి.భాస్కర్ రెడ్డి, పుట్టా శంకరయ్య, బి.నారాయణ,ఎన్.వెంకటరమణ, భూలోక మురళి, జి.మణి, నరసింహులు, డి. మహేంద్ర, బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఫల సరుకులు పంపిణీ



**గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** స్థానిక త్యాగరాజావీదిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ అండ్ ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా రోహి ణమ్మ విచ్చేశారు. కొలకపూడి రమా, లక్ష్మిలు ఐదు వేల రూపాయలు అందజేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు బి. మాధురి, కార్యదర్శి లక్ష్మి, విష్ణు వందన, స్నేహలత, విజయ, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు.

## జ్ఞాన విజ్ఞాన వేదిక నేతృత్వంలో వక్తా కార్యక్రమం



**సీతారామపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలోని యువతలో ఉన్న ఉపన్యాస నైపుణా ్యలను వెలికి తీసి నేటి పోటి ప్రపంచంలోనిగ్గుకు రావాలంటే మాట్లాడే నైపుణ్యానికి పొదును పెట్టాలని ఆదిశగావిద్యార్దుల చేతవక్త కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు దస్తగిరి అహ్మద్,గాజుల పల్లి రామిరెడ్డి,జిల్లా ఉపాధ్యాక్షులు బసిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు.గురువారం సీతారామపురంలోని ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ మస్తాన్ వలి చేతులు మీదుగా వక్త 2026 పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా జనవి జ్ఞాన వేదిక నాయకులు మాట్లాడుతు రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల జిల్లా రాష్ట్ర స్దాయిలో వక్త పోటీలు జరుగుతాయని ఈ అవకాశాన్ని విద్యార్దులు అందరు ఉపయోగించుకోవాలని అన్నారు. అందు లో భాగంగానే సీతారామపురం మండలంలోని అన్ని పాఠశాలలో వక్త పోటీలను నిర్వహించి 9 వ తేదిన మండలస్దాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లా ,రాష్ట్ర స్దాయి పోటీలు జరుగుతాయని అన్నారు. మొదటి,రెండవ,మూడవ స్దానాలలో వచ్చిన విద్యార్దులకు తగిన బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక సీతారామపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసులు,ఫిజియోధెరపిస్టు చాముండేశ్వరీ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన




**అల్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** అల్లూరుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(సుబ్బయ్యబడి)లో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్తులు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్ అంశంపై చిత్రలే ఖనం ,వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, పొట్లూరు చెంచయ్య, రమేష్‌బాబు మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## టోల్‌ప్లాజా నందు ఉచిత కంటి వైద్య శిబిరం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కావలి సమీపంలోని ముసునూరు టోల్‌ప్లాజా నందు ప్రాజెక్టు డైరెక్టర్ వి.అనిల్‌కుమార్‌రెడ్డి సలహాతో సింహపురి ఎక్స్ప్రెస్ హైవే లిమిటెడ్ ప్రాజెక్టు హెడ్ జైరాం అమరబాబు ఆధ్వర్యంలో ఆపరేషన్ హెడ్ శ్రీనివాసులు సూచనలతో గురువారం ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమర్‌బాబు రోడ్డు యూజర్స్‌కు కంటి సమస్యల గురించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వాహనదారులు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. కంటి డాక్టర్స్ వారి సిబ్బంది 180మంది కంటి పరీక్షలు చేసి కండ్లజోడులు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**దగదర్తి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తన తండ్రి ఆస్తులలో తనకు సక్రమంగా పంపకాలు చేయలేదని మనస్థాపం చెంది ఓ వ్యక్తి గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దుండిగం ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు దుండిగం ఎస్సీ కాలనీకి చెందిన పందిళ్ళ సుధాకర్(41) తన తండ్రి వెంకటేశ్వర్లు ఆస్తి పంపకాలు సక్రమంగా చేయకుండా కుమార్తెకు చెందేలా వ్యవహరిస్తున్నాడని మనస్థాపం, ఇతర కారణాలతో గురువారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో వంట గదిలో రేకుల షెడ్డుకు వేసిన ఇనుప పైపుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం వచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి ఆత్మహత్యకు గల కారణాలను విచారించి మృతదేహాన్ని పరిశీలించామని ఎస్సై జంపాని కుమార్ తెలిపారు. భార్య శాంతమ్మతో సుధాకర్‌కు ఆస్తుల పంపకాల పైన స్వల్ప మనస్పర్ధలు చోటు చేసుకునేవి. ఈ క్రమంలోనే భార్య కొద్ది రోజుల క్రితం ఆత్మకూరులోని తన పుట్టింటికి వెళ్ళింది. సుధాకర్‌కు కొంత అనారోగ్య సమస్యలు కూడా ఉన్నాయి. సుధాకర్‌కు వివాహమై సుమారు ఆరు సంవత్సరాలు అయిందని, సంతానం కలగలేదని స్థానికులు తెలిపారు. ఈ నేపధ్యంలో పూర్తిగా మనస్థాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఎస్సై జంపాని కుమార్ తెలిపారు.

## బైక్‌పై నుండి జారి పడి మహిళ మృతి



**చేజర్ల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామంలోని ఆదూరమ్మ ఆలయ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. తూర్పు కనుపూరు గ్రామానికి చెందిన లక్ష్మమ్మ బైక్‌పై నుండి జారిపడి అక్కడిక్కడే మృతి చెందినట్లు సమాచారం. కొడుకుతో కలిసి ఆమె బంధువుల ఇంటికి బైకుపై వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మార్గ మధ్యంలో బైక్ పై అదుపుతప్పడంతో లక్ష్మమ్మ కిందపడినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న చేజర్ల పోలీసులు సంఘటనా స్థలనాకి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో మృతి రాలి కుటుంబంలో విషాధ చాయలు అలముకున్నాయి.

## లెప్రసీపై అవగాహన



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాపూరు డొంక ఎస్టీ కాలనీ ఏపీ గిరిజన గురుకుల బాలుర పాఠశాల నందు మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బ్రహ్మేశ్వర నాయుడు, డాక్టర్ కిషోర్ కుమార్‌ల సూచనలతో లెప్రసీ సంబంధిత స్పర్శ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుధాకరరావు మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వికసిత్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్రాన్ని కుష్టు రహిత సమాజంగా మార్చేందుకు మారుమూల గ్రామాల్లో సైతం ప్రజల్లో అవగాహన కలిగించడంతో పాటు విద్యాసంస్థల్లో అవేర్నెస్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా కుష్టు వ్యాధి భారిన పడకుండా అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని, లెప్రసీ సంపూర్ణంగా నయమయ్యే వ్యాధి అని, ఉచిత చికిత్స అందుబాటులో ఉందని, లెప్రసీ రోగులపై వివక్ష చూపరాదని అన్నారు. అదే విధంగా ఎస్టీ కాలనీలో కూడా అవేర్నెస్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక లీడర్ గుంటూరు మల్లిఖార్జున, రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ సీనయ్య, టీచర్లు మాధవ్, సుకుమార్, జావిద్, సురేఖ, నౌశిక్, ఏఎన్ఎం లక్ష్మి, నేత్రావతి, స్థానిక ఏఎన్ఎం సుజాత, ఆశా వాలంటీర్లు అనూహ్య రజని, సుభాషిణి, ప్యారిజాన్, అంగన్‌వాడీ టీచర్ కాజా బి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు బానిస కాకండి మంచి జీవితం పొందండి ఏఎస్‌పి సౌజన్య



**కొడవలూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో ఉన్న ఎస్‌వీసీఎన్ కళాశాలలో నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు."పోలీసుల పోరాటం – యువతను కాపాడుటకు, కుటుంబాలను రక్షి ంచుటకు" అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ సౌజన్య, నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సౌజన్య మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మనిషి ఆలోచన శక్తిని దెబ్బతీసి ఏం చేస్తున్నామో తెలియని స్థితికి తీసుకెళ్తాయని అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల యువత మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురవుతారని హెచ్చరించారు. ముఖ్యంగా సింథటిక్ డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలను విద్యార్థులకు వివరించారు.డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను గుర్తించి వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థులంతా "సే నో టు డ్రగ్స్" అనే నినాదాన్ని ఆచరణలో పెట్టి మీ భవిష్యత్తును సురక్షితంగా, ఉత్తమంగా నిర్మించుకోవాలని ఆమె సూచిం చారు. అనంతరం రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మదకద్రవ్యాలకు బానిసకాకండి మంచి భవిష్యత్తును ఎంచుకొని ఉన్నత స్థాయికి వెళ్లి తల్లిదండ్రుల ఆశయాలు నిలబెట్టి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. కోవూరు, కొడవలూరు సిఐలు సుబ్బారావు, సురేంద్రబాబు మాట్లాడుతూడ్రగ్స్, గంజాయి, మద్యం మత్తు పదార్థాలకు బానిస కాకండి, మంచి చదువులు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి సి ఎన్ కళాశాల చైర్మన్ గుణశేఖర్, కొడవలూరు,విడవలూరు ఎస్సైలు కోటిరెడ్డి, నరేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఏవో గిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బునియాద్ పుస్తకాల పంపిణీ



**కొడవలూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండలంలోని గండవరం ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో హిందీ భాషను సులభంగా నేర్చుకునేందుకు ఉపయోగకరమైన 'బునియాద్' పుస్తకాలను హిందీ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంతం చేతుల మీదగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంతం మాట్లాడుతూ తొమ్మిదవ తరగతిలోనే విద్యార్థులు చదవడం, రాయడం, వ్యాకరణంపై పట్టు సాధిస్తే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అందుకు గాను గుంజి నాగభూషణం రచించిన 'బునియాద్' పుస్తకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని అధ్యయనం చేస్తే కేవలం 40 రోజుల్లోనే హిందీ భాషను చదవడం, రాయడం నేర్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు.సులభమైన విధానంలో బొమ్మల ఆధారంగా ఈ పుస్తకాన్ని రూపొందించిన నాగభూషణంను అభినందించారు.అనంతరం హిందీ ఉపాధ్యాయులు గుంజి నాగభూషణం మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ఈ పుస్తకాలను విద్యార్థులకు అందజేశామని తెలిపారు. హిందీ విషయంలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్య తెలుపుటకు గ్రామసభ ఏర్పాటు



**విడవలూరు, ఫిబ్రవరి 5ప్రభాత వార్త:** మండలంలోని దంపూరు గ్రామ సచివాలయంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ గ్రామసభ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు గ్రామసభలో పాల్గొని రెవెన్యూ వివిధ సమస్యలపై తహశీల్దార్ కు తెలియపరచి పరిష్కారం చేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ జరి గిన గ్రామసభకు రైతుల వద్ద నుండి10అర్జీలు స్వీకరించడం జరిగింది. వచ్చిన అర్జీలు సబ్ డివిజన్ కొరకు 6, ఆధార్ డీసీడింగ్ కొరకు 2, సర్వే నెంబర్ సవరణ 2అర్జీలు వచ్చినవి వాటిని త్వరలోనే పరిష్కారం కొరకు మండల, గ్రామస్థాయి సర్వేయర్లకు తెలియపరచి పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఆర్ ఐ అబ్దుల్ సలాం,సర్పంచ్ సురేందర్ రెడ్డి, వీఆర్వో సులోచనమ్మ పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో అన్నదానం



**విడవలూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వెలసియున్న సాయిబాబాకు గురువారం అర్చకులచే పాలాభిషేకం, కుంకుమార్చన, అర్చనలు,పూల అలంకరణ చేశారు.భజన భక్తమండలి వారిచే వివిధ రకాల భక్తి గీతాలు ఆలపించారు.ఆలయ ప్రాంగణంలో స్వామివారిని పల్లకిలో ఊరేగించారు.భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉభయకర్తలుగా చెముకుల వేణు, సుమతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాష్ ప్రోగ్రాం ద్వారా తాగునీటి బోర్లకు మరమత్తులు



**రాపూరు,ఫిబ్రవరి05ప్రభాతవార్త :** రానున్న వేసవిలో మండలంలో తాగునీటి ఎద్దడి నివారణా ముందస్తు చర్యలలో బాగంగా క్రాష్ ప్రోగ్రాం ద్వారా అన్ని తాగునీటి బోర్లకు మరమత్తులు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారిణి మారెళ్ళ భవాని తెలిపారు. గురువారం రాపూరు యంపీడీఓ కార్యలయంలో వున్న తాగునీటి బోరుకు క్రాష్ ప్రోగ్రాంలో భాగంగా మరమత్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డిఇఇ టి. నాగరాజు మాట్లాడుతూ ఈ క్రాష్ ప్రోగ్రాం ద్వారా మండలంలోని అన్ని తాగునీటి పథకాలు, చేతి పంపులను సిబ్బంది వెళ్లి పరిశీలించి ప్రభుత్వానికి నివేధిక ఇవ్వడం జరుగుతుందన్నారు.చిన్న,చిన్న మరమత్తులు వుంటే మెకానిక్‌లు వాటిని వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఇ ఎన్.అంజనేయులు, కార్యలయం సూపరిడెంట్ దశరధ రామి రెడ్డి, సినియర్ సహకుడు పి. చంద్రశేఖర్, పలువురు బోర్ మెకానిక్‌లు వున్నారు.

## ఆకలివలస వద్ద రోడ్డు ప్రమాదం..వ్యక్తి మృతి



**ఆకలివలస(రాపూరు),ఫిబ్రవరి 5ప్రభాతవార్త :** మండలంలోని ఆకలివలస, మైఖల్ కాలనీ వద్ద జాతియ రహదారి రోడ్డుపై బుదవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓబులాయపల్లి ఆరుంధతీయ వాడకు చెందిన దూడల పెంచలయ్య(42), మృతి చెందాడు. మృతుడు ఆకలివలస గ్రామం నుండి తన స్వగ్రామానికి బైక్‌పై వెళుతుండగా మైఖల్ నగర్ వద్ద జాతియ రహదారిపై రాపూరు నుండి వస్తున్న కారు ఢీకొనింది.ఈ ప్రమాదంలో గాయపడ్డ పెంచలయ్యను చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమేదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా కళ్లజోళ్ల పంపిణీ



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గతంలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించిన వారిలో 54 మంది విద్యార్థినులకు జిల్ల అంధత్వ నివారణ సంస్థ ద్వారా గురువారం పాఠశాలలో కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ కళ్లజోళ్లను విద్యార్థినులు జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆప్తమాలజిస్ట్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ మానవుని శరీరంలో కళ్ల ప్రధానమైనవని వాటిని ఎక్కువ సేపు ఒత్తిడి లేకుండా విద్యార్థినులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతామాధురి, ఫిజికల్ డైరెక్టర్ సులోచన, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఛలో పోతిరెడ్డిపాడుకు వైసీపీ నేతలు



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అడ్డుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరుకు నిరసనగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలతో గురువారం ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో కోవూరు వైసీపీ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత యర్రంరెడ్డి ఆదినారాయణరెడ్డి, జిల్లా వలంటీర్ విభాగం ప్రధాన కార్యదర్శి కవరగిరి ప్రసాద్‌లు ఉన్నారు.

## స్వయం ఉపాధితో అభివృద్ధిలోకి రావాలి



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** స్వయం ఉపాధి రంగాలపై పొదుపు మహిళలు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిలోకి రావాలని ఆర్‌సిటీ డైరెక్టర్ ఎం. కాశయ్య అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సీడ్ క్యాపిటల్ లబ్దిదారులు 46 మందికి శిక్షణా కార్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేలా తమ సంస్థ తోడ్పడుతుందన్నారు. వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని సరైన మార్గంలో పయనింపజేసి అభివృద్ధి లోకి రావాలనే ధ్యేయంతో తాము ఇస్తున్న శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్‌కు అనుకూలంగా ఉన్న వాటిపై మహిళలు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్దిదారులకు సీడ్ క్యాపిటల్ రుణాలను ఒక్కొక్కరికి 40 వేలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తీసుకున్న రుణాలను తిరిగి సక్రమంగా చెల్లిస్తే వారికి వడ్డీ కేవలం 50 పైసలు మాత్రమే పడుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ రుణాన్ని 75 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సద్వినియోగం చేసుకోవాలని కోర్సు కోఆర్డినేటర్ ఎం. తిరుమల తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఎల్ కోఆర్డినేటర్ రవిశంకర్ లబ్దిదారులకు నూతన వ్యాపారాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, మురళి, రాము, శోభ, అకౌంటెంట్ సుధా, తదితరులు ఉన్నారు.

## ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే పరుగులు తీస్తాయని పదవ తరగతి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. అనిత తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికల పాఠశాలలో గురు వారం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ వంద రోజుల ప్రణాళికను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. సి, డి గ్రేడ్‌ల విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూరుశాతం ఫలితాలు సాధించాలనే పట్టుదల ప్రతి విద్యార్థిలో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్‌లు విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సాయి మందిరంలో ప్రవాసా ఆంధ్రుల అన్నదానం



**బిట్రగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీలోని రాజ వీధిలో ఉన్న అమరా బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలు అయినా బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు శ్రీ షిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందిర ఆర్గనైజర్ డాక్టర్ ఆనందసాగర్, సాయి సేవకులు పాల్గొన్నారు.

## పాత ఉపాధి చట్టమే వుండాలి...ఉపాధిహామి కూలీలు డిమాండ్



**జలదంకి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఉపాధిహామి చట్టాన్ని వెనక్కు తీసుకొని పాత చట్టాన్నే కొనసాగించాలని ఉపాది హామి కూలీలు డిమాండ్ చేశారు.గురువారం పెద్ద సంఖ్యలో జలదంకి మహిళా కూలీలు ఏకమై స్థా నిక తహసీల్దార్ కార్యాలయానికి తరలారు. కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు.సిపిఎం,వ్యవసాయసంఘ నేతలు టి.మాల్యాద్రి,రావి మాల్యాద్రి,గడ్డం మాల్యాద్రి,గోసు ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంతో కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు.కొత్త చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని నినదించారు.ఈ సందర్భంగ నేతలు మాట్లాడుతు వామపక్షాల పోరాటాలతో ఈ చట్టం అమలులోకి వచ్చిందని దానిని ప్రస్తుత పాలకులు నిర్వీర్యం చేసే పనిలో పడ్డారని అన్నారు.ఇది కుట్రపూరితమని ఆరోపించారు.దీనిని ఎండకట్టి కూలీలందరు ఏకమై పోరు సల్పాల్సిన అవసరమెంతైన వుందని అన్నారు.అందులో బాగంగానే 12న దేశవ్యాప్త సమ్మె తలపెట్టారని,మన మండలంలోకూడ సమ్మెను విజయవంతం చేసేందుకు అందరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటి తహసిల్దార్ వెంకట్రామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు నమూనా పరిశీల



**కొడవలూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండలంలోని తలమంచి పరిధి గ్రామ రైతుల పట్టాదారు పాసు పుస్తకాలు నమూనా పక్రియను పూర్తిచేయాలని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి సచివాలయంలో రికార్డులు తనిఖీలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్ర పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశాలలో భాగంగా తలమంచి గ్రామ రైతులకు త్వరలోనే పాస్ పుస్తకాలు విడుదల చేయాలి కాబట్టి గ్రామ రెవెన్యూ అధికారులు రైతుల వద్ద పూర్తి వివరాలు సేకరించి తప్పిదాలను సరిచేసి ఒక నమూనా ఏర్పాటు తదుపరి రైతులకు తెలియపరచి ఆన్లైన్ వేలిముద్ర నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు దేశన్న, మురళి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి




**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డీఓకు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పుసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ 2005లో వామపక్ష పార్టీల ఎంపిలు అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధించారని తెలియజేశారు. అప్పటి నుండి గ్రామీణ పేదలకు పనులు ఉంటూ వారి కుటుంబాల జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. అలాంటి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చుచేసి కొత్త పథకాన్ని తీసుకొచ్చిందని దీని వలన ఉపాధి పనులు క్రమేణ నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. గత చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం మార్పుచేయడం దుర్మార్గమని తెలిపారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కొత్తగా తీసుకువచ్చిన పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత చట్టం అమలు జరిగే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు కొనసాగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.క్రిష్ణమోహన్, బి.క్రిష్ణయ్య, జి.మదుసూదన్‌రావు, వెంకటేశ్వర్లు, ఎస్.వెంకయ్య ప్రజాసంఘాల నాయకులు ఎం.రమణయ్య, సిహెచ్ లక్ష్మయ్య, ఎస్.మధు, సిహెచ్‌సుశీల, ఎం.పద్మ, రత్నమ్మ, సిహెచ్ శారదతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైడిమిట్ల కరుణకుమారి మీద జరుగుతున్న ప్రచారం అవాస్తవం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** విశాఖపట్టణం, పెందుర్తి, చిన్న ముసలివాడకు చెంది పైడిమిట్ల కరుణాకుమారి అనే గర్భిణీపై హత్యాయత్నం అని మరియు రకరకాలుగా జరుగుతున్న ప్రచారాలు అవాస్తవమని కావలి డిఎస్‌పి పి.శ్రీదర్ తెలియ జేశారు. కావలి డిఎస్‌పి కార్యాలయంలో గురువారం కావలి రూరల్ సిఐ బి.పాపారావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకాశంజిల్లా, నాగుప్ప లపాడు గ్రామానికి చెందిన గుంజి.వెంకటశేషరావు రైల్వే బిట్రగు ంటలో లోకోపైలెట్‌గా పనిచేస్తున్నాడని ఆయన కావలి వడ్డీపాలెంకు చెందిన శ్రీలేఖను వివాహం చేసుకు న్నాడని వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలియజేశారు. భార్యతో తలెత్తిన విబేధాలు కారణంగా ఇద్దరు విడిపోయారని తెలియజేశారు. గుంజి వెంకటశేషారావు, పైడిమెట్ల కరుణకుమారితో కొన్ని సంవత్సరాల నుండి పరిచం ఏర్పరచుకొని ఇద్దరు భార్యాభర్తలుగా కలిసి సహజీవనం చేస్తున్నారని తెలిపారు. వీరు బోగోలు మండలం, వీఎన్‌ఆర్‌పేటలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని అందులో నివసిస్తున్నారని తెలిపారు. గుంజి వెంకటశేషారావు తన పిల్లలను చూడడానికి తరచూ కావలికి వెళ్ళి వస్తూ ఉండేవాడని ఈ విషయంపై కరుణకుమారి తరచూ గొడవపడేదని తెలిపారు. దుశారం సాయంత్రం కరుణకుమారి కూరగాయాలు తెమ్మని అడగడంతో కూరగాయాలు తేవడం జరిగింది. మరల ఇద్దరి మద్య గొడవ జరిగింది. ఆ గొడవలో వెంకటశేషారావు కూరగాయల చాకుతో కరుణకుమారి మెడపై, శరీరంపై పొడిచి తీవ్ర గాయాలు కలగడంతో 108లో కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందని తెలిపారు. ఆమె తరపు బంధువులు అదుబాటులో లేనందున జిల్లా ఎస్‌పి ఆజిత వేజెండ్ల సూచనలతో డిఎస్‌పి శ్రీధర్, సిఐ పాపారావు, బిట్రగుంట ఎస్ఐ ప్రభాకర్ బాధితురాలని మెరుగైన చికిత్స కొరకు నెల్లూరు నారాయణ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యులతో సంప్రదించి మెరుగైన చికిత్స అందించడమైనదని ప్రస్తుతం ఆమె సృహల ఉందని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలియజేశారు.

## ఆర్ ఎస్ ఆర్ లో టెక్నోపల్స్ 2కె26 పోస్టర్ రిలీజ్



**బిట్రగుంట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతలలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సాయంత్రం జాతీయ స్థాయిలో టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్స్ "టెక్నోపల్స్ 2కే26" పేరుతో పోస్టర్ను రిలీజ్ చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్, టెక్నికల్ పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో వంటి ఈవెంట్స్ ను డిపార్ట్మెంట్ వైజ్ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపార్ట్మెంట్ వైజ్ మరియు ఈవెంట్ వైజ్ ప్రజెంట్ చేసిన వారిలో బెస్ట్ త్రీ ని సెలెక్ట్ చేసి వారికి ఆకర్షవంతమైన బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఈవెంట్స్ లో పాల్గొనడానికి ఫిబ్రవరి 22వ తేదీ లోపు అప్లై చేసుకోవాలని ఫిబ్రవరి 28వ తేదీ అప్లై చేసిన వారికి కన్ఫర్మేషన్ ఇస్తామని తెలిపారు. అలాగే ఈ ఈవెంట్ మార్చి 7వ తేదీన కళాశాలలో నిర్వహి ంచడం జరుగుతుందని, ఈ పోస్టర్ను జాతీయస్థాయిలో అన్ని ఇంజనీరింగ్ కళాశాలకు పంపించడం జరుగు తుందని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వి.సునీల్ రెడ్డి, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.రవీంద్రారెడ్డి అన్ని విభాగాల హెచ్వోడీస్ పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీతనంతో అభివృద్ధి ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాలనే సంకల్పంతో గత 12 ఏళ్లుగా పనిచేస్తున్నానని, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా నెల్లూరు రూరల్‌ను తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతోందని ఆయన అన్నారు.నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియో జకవర్గం పరిధిలోని కలివెలపాలెం గ్రామంలో రూ.1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో రాష్ట్రంలోనే తొలి సారిగా మూడు ఫేస్‌లతో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా పనులను పూర్తిచేసిన నియోజకవర్గం నెల్లూరు రూరల్‌గా నిలిచిందని గర్వంగా పేర్కొన్నారు.నియోజకవర్గంలో ఉన్న అన్ని స్మశాన వాటికలను పూర్తిస్థాయి వసతులతో అభివృద్ధి చేస్తామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎన్నికలు ఉన్నా లేకపోయినా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్‌లు సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, కలివెలపాలెం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ చెన్నారెడ్డి శ్రీనివాసుల రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ అలాబక్షుతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్‌కుమార్‌కి రాక



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మాజీ ఐఏఎస్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మన దళాధిపది విజయ్ కుమార్ నేడు కావలికి రావడం జరుగుతుందని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరి రామకోటయ్య, ముసలి నవీన్, సాల్మన్ రాజు, కోవూరు బాబురావు, చేవూరు రత్నం, నాగార్జునలు తెలియ జేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఆర్ పార్కుల నందు గురువారం వారు మాట్లాడారు. కావలి నియో జకవర్గ ఇన్‌చార్జ్, కమిటీల ప్రమాణ స్వీకార సభ మరియు పార్టీ విస్తరణ కార్యక్రమంలో భాగంగా నియో జకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆత్మకూరు రామకోటయ్య ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని పలువురు పార్టీలో చేరడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయ్‌కుమార్ పాల్గొని కీలక ప్రసంగం చేయ డం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం మద్దూరుపాడు బైపాస్ ఫ్లైఓవర్ నుంచి ర్యాలీ ప్రారంభం అవు తుందని అనంతరం స్థానిక జీడి కాంప్లెక్స్‌లోని హోటల్ ఎస్ఆర్ పార్కులో సభ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

## ఏపీలో జాతీయ రహదారుల నిర్వహణ వేగవంతానికి తీసుకుంటున్న చర్యలేంటి..?



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో జాతీయ రహదారుల నిర్వహణను వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ఆరా తీశారు. గురువారం లోక్‌సభలో జాతీయ రహదారుల అంశంపై పలు ప్రశ్నలు వేశారు. గత ఐదేళ్లలో జాతీయ రహదారి విస్తరణలలో జరిగిన ప్రమాదాల వివరాలు తెలియ జేయాలన్నారు. నిర్వహణ సమయం, ట్రాఫిక్ అంతరాయాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు వివరించాలన్నారు. ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకున్నారా అని ఆరా తీశారు. జాతీయ రహదారులపై భద్రతను మెరుగుపరచడానికి ఉపగ్రహ మ్యాపింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రియల్‌టైమ్ మానిటరింగ్ వ్యవస్థల వంటి సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించే అంశాలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి ప్రశ్నలకు కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇచ్చారు. రోడ్డు రవాణా !! రహదారుల మంత్రిత్వ శాఖ.. నిరంతరం జాతీయ రహదారుల నిర్వహణను పర్యవేక్షి స్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుందన్నారు. నిర్వహణ పనితీరు ఆధారిత నిర్వహణ ఒప్పందాలు (శితీలీది), స్వల్పకాలిక నిర్వహణ ఒప్పందాలు (ళీగిలీది) ద్వారా రహదారుల నిర్వహణలో సమయపాలన పాటిస్తున్నట్లు చెప్పారు. నిర్వహణలో ఉన్న జాతీయ రహదారుల లోపాల బాధ్యత సదరు కాంట్రాక్టర్‌దేనని చెప్పారు. నిర్వహణ సమయాలను తగ్గించడానికి క్రమం తప్పకుండా అంచనాలు, ముందస్తు ప్రణాళిక, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయో గిస్తున్నా మన్నారు.గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని నిర్వహణలో ఉన్న జాతీయ రహదారి ప్రాంతాలలో 31,652 ప్రమాదాలు జరగగా.. 4,383 మంది మరణించారన్నారు. గత మూడేళ్ల కాలంలో కాంట్రాక్టర్లు నిర్వహణ పనులలో ఎలాంటి పొరపాట్లు, జాప్యాలు చేసిన దాఖలాలు లేవన్నారు.జాతీయ రహదారుల నిర్వహణ సమయంలో భద్రతను మెరుగుపరచడానికి ప్రభుత్వం అధునాతన సాంకేతికతలు/పరికరాలను ఉపయోగిస్తున్నామన్నారు. అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (తిగిలీళీ) ఉపయోగించి ప్రత్యేక కెమెరాలు, సెన్సార్లు, త్ది ద్వారా రియల్‌టైమ్ డేటాను ఉపయోగించి ట్రాఫిక్ నియంత్రణ చేయడంతోపాటు హైవేలపై భద్రతను పర్యవేక్షి స్తున్నామన్నారు. నెట్‌వర్క్ సర్వే వెహికల్ (విళీజు) ద్వారా లిదీతిళి, 3దీ లేజర్ స్కానర్లు, హైరిజల్యూషన్ 360డిగ్రీ కెమెరాలు, దీబిశీ వంటి అధునాతన సెన్సార్‌లతో కూడిన ప్రత్యేక వాహనం ఉపయోగించి రోడ్డు పరిస్థితులు, పేవ్‌మెంట్ బాధ, భద్రతను అంచనా వేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇక డ్రోన్ అనలిటిక్స్ మానిటరింగ్ సిస్టమ్ (దీతిలీళీ) ఉపయోగించి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పర్యవేక్షణ, గుంతలు, పగుళ్లు, ఆక్రమణల వంటి లోపాలను గుర్తిస్తు న్నామనా న్నరు.ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిజూదీ(పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్) నిర్వహణ సంస్థ నిర్వహిస్తున్న జాతీయ రహదారులు 2562.62 కి.మీ ఉండగా.. ల్నీళిగిబీ ఆధ్వర్యంలో శిIగ(ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్) నిర్వహణలో ఉన్న జాతీయ రహదారులు 357.7 కి.మీ ఉందన్నారు. విబీతి। నిర్వహణలో ఉన్న జాతీయ రహదారులు 2620 కి.మీ ఉందన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా దాసరరాజు హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## కళ్ళద్దాలతో ఆరోగ్యం, కంటిచూపు పొందవచ్చు



**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త – వైద్యం :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్, క్యాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వియాని హోమ్ సంయుక్త ఆధ్వర్యంలో స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో గురువారం, డైకస్‌రోడ్ సెంటర్‌లోని వియాని హోం నందు 35 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్ మాట్లాడుతూ కళ్ళ అద్దాలు అందానికే కాదని, ఆరోగ్యానికి, కంటిచూపుకు అని అన్నారు. గత వారం వైకుంఠపురంలో స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారు కంటి పరీక్షలు నిర్వహించిన పేదవారికి ఈ రోజు కళ్ళద్దాలు అందజేస్తున్నారని, కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చారని, కంటి అద్దాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొత్తగా కంటి అద్దాలు వాడే వారికి ఏదైనా ఇబ్బంది కలిగితే, అవసరమైతే డాక్టర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.కళ్ళ గురించి ఎలాంటి అశ్రద్ధ చేయవద్దని, సరైన సమయానికి నిపుణులను సంప్రదించాలన్నారు. ఫాదర్ రాసారియో మాట్లాడుతూ పీహెచ్‌పీ అసోసియేషన్, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారిని ఒప్పించి నిరుపేదల కంటి సంరక్షణ కొరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తు న్నందుకు,కళ్ళజోళ్ళు అందజేసినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరంకార్పొరేటర్ తాళ్లూరి అవినాష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, రూడ్స్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్‌భాషా, జిల్లా పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, వియాని హోమ్ సిస్టర్స్ రమ, జయ, హాస్పిటల్ మేనేజర్ రాంబాబు, పీఆర్వో వెంకటేష్, ఆశాలు విజయ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పొట్టకొట్టేందుకే జీ రాంజీ పథకం



**కోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పేదల కోసం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకుట్ర చేస్తూ కొత్తగా జీ రాంజీ పథకాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర పీసీసీ కమిటీ సభ్యులు బాల సుధాకర్ ఆరోపించారు. గురువారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధి హామీని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ఉపాధి హామీ అద్భుతంగా నడిచిందన్నారు. అప్పట్లో ప్రతి కూలీ వందరోజులు పనులు చేశారని, ఇప్పుడు 52 శాతం కూడా పనిదినాలు జరగడం లేద న్నారు. కూలీలకు సరిగ్గా వందరోజులు పని కల్పించలేనప్పుడు బిజెపి ప్రభుత్వం ఇప్పుడు 125 పనిదినాలు ఇస్తామ నడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రప్రభుత్వం వాటా 90 శాతం, రాష్ట్రప్రభుత్వం వాటి 10 శాతం ఉండే దని, కొత్తగా తీసుకొచ్చిన జీ రాంజీ పథకంలో కేంద్రప్రభుత్వం 60 శాతం వాటా ఇస్తామని, మిగిలిన 40 శాతం రాష్ట్రప్రభుత్వమే భరించాలని చెప్పడంతో రాష్ట్రప్రభుత్వాలపై భారం పెరిగి పథకం నిర్వీర్య మవు తుందని చెప్పారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధి హామీ పథకాన్ని నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు. ఈ నెల 12న పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నెల్లూ రు జిల్లా మనుబోలు మండలంలో కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## లెప్రసీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**నెల్లూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరులోని స్థానిక నవాబుపేటలో ఉన్న ఎంసీహెచ్‌ఎస్ చిన్న బాలయ్య పాఠశాలలో నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వల్లి స్పర్శ లెప్రసీ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా లెప్రసీ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎల్‌ఏటీఓ డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వల్లి మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి ఎలా వస్తుంది. దాని లక్షణాలు, లెప్రసీ వ్యాధులకు ప్రభుత్వం వారు అందిస్తున్న చికిత్స విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి.వెంకట యుగళ, డీపీఎంఓ డాక్టర్ సుబ్బయ్య, ఎంపీహెచ్‌ఎస్, సీఓ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు హాజరయ్యారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఇనమడుగు సెంటర్ వద్ద ఉన్న లారీ యార్డ్ ప్రాంగణంలో ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సీహెచ్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది రవాణా రంగంలో ఉపాధి పొందుతున్నారన్నారు. అటువంటి రవాణా రంగాన్ని ప్రోత్సహించకపోగా వివిధ రకాల అదనపు భారాలు, ప్రైవేటీకరణ విధానాలతో నిర్వీర్యం చేసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభింస్తోందన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భారీగా తగ్గాయని, మన దేశంలో మాత్రం డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని అనేక రహదారుల మీద టోల్‌గేట్‌ల కాలపరిమితి పూర్తయినప్పటికీ నేటికీ ఫీజులు వసూలు చేస్తూ రాజకీయ నేతలు జేబులు నింపుకుంటున్నారన్నారు. వివిధ రకాల ట్యాక్స్‌ల పేరుతో సంవత్సరానికి వాహనాల యాజమానులు లక్షల రూపాయలు చెల్లించే పరిస్థితి ఉందన్నారు. ఈ కారణంగా రవాణా రంగంలో కొత్తగా ఉపాధి పొందే కార్మికుల సంఖ్య నానాటికి తగ్గింతోందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా చేసిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని తమ వాహనాలను నిలిపివేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో లారీ సప్లయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. అంకయ్య, మినీ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వెలుగు రవి, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా లారీ యార్డ్ నుంచి ఇనమడుగు సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కె. శ్రీనివాసులు, సీఐటీయూ నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు, లారీ అసోసియేషన్ నేతలు కొండస్వామి నాయుడు, షేక్. ఖదిర్, తదితరులు ఉన్నారు.

## మోడేగుంట సర్పంచ్‌కు ఘన నివాళులు



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మోడేగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు కోడూరు వెంకట రమణారెడ్డి చిత్రపటానికి గురువారం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్‌రెడ్డి, మహేష్, పోతిరెడ్డిపాలెం సర్పంచ్ ఎన్. శ్రీవాణి, జొన్నవాడ దేవస్థానం మాజీ ధర్మకర్త సుప్రజ, తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పాత చట్టాన్ని అమలు చేయాలి




**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శేషయ్య మాట్లా డుతూ ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగిం చడమే కాకండా కొత్త పేరుతో బిల్లులు తీసుకురావడంతో పాటు ఇందులోని అసలు సారాంశాన్ని పూర్తిగా తొలగించారన్నారు. గతంలో ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరిస్తే ప్రస్తుతం దానికి 60శాతానికి తగ్గించారన్నారు.అలాగే పనిదినాలు 120 రోజులు కల్పిస్తామని ప్రకటించి దానిని 60 రోజులకు తగ్గించడం ఎంతవరకు సబబన్నారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి కనీసం లక్షా 80 వేల కోట్లు అవసరం ఉండగా.కేవలం90 వేల కోట్లు మాత్రమే కేటాయించడంతో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమ వుతుందన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు ప్రసం గించారు.నేతలుబుజ్జయ్య,సుబ్బారావు,ఎస్‌కేబాబు,యస్థాని, మల్లికార్జునరెడ్డి, హరి ,పెద్దన్న,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి వందశాతం ఫలితాలు సాధించాలి

**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి వందశాతం ఫలితాలు సాధించాలని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలియజేశారు. పదవతరగతి వందరోజుల కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ బండి గోవిందయ్య కావలి రూరల్ మండలం గౌరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడతూ ప్రతిరోజూ విద్యార్థులు బడికి రావాలని టీచర్లు పెట్టే పరీక్షల స్లిప్‌టెస్ట్ రాయాలని విద్యార్థులను కోరడం జరగింది. సి, డి గ్రూపుల్లో ఉన్న విద్యార్థులు ఆందరూ కూడా ఏ, బి గ్రూపుల్లోకి రావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు విద్యార్థుల ప్రోగ్రస్‌కు సంబందించిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. మద్యాహ్న బోజనం పతకం కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

## హత్యాయత్నం లో గాయపడ్డ మహిళను పరామర్శించిన డి.ఎస్.పి



**బిట్రగుంట ఫిబ్రవరి5ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వ నాథరావుపేట పంచాయతీలోని బుధవారం రాత్రి రైల్వే లోకో పైలట్ శేషగిరిరావుతో గాయపడ్డ భార్య కరుణను గురువారం రాత్రి కావలి డిఎస్పి శ్రీధర్ నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్య శాలలో చికిత్స పొందుతుండగా ఆమెను పరామర్శించారు. ఈ సంఘటన పూర్వపరాల గురించి ఆమెను తెలుసుకోవడమే కాకుండా వైద్యులు కూడా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అంతకుముందు డిఎస్పి విశ్వనాథరావుపేటలో అద్దెకు నివాసం ఉంటున్న ఇంటి వద్ద హత్యాయత్నం జరిగిన ప్రదేశంతోపాటు, చుట్టుపక్కల వారిని కూడా విచారణ చేపట్టి నివేదికం తయారు చేశారు. కేసు నమోదు చేశారని డీఎస్పీ వెంట ఉన్న బిట్రగుంట ఎస్సై ప్రభాకర్ విలేకరులకు తెలిపారు.

## 20న కలెక్టరేట్‌లో ఎంప్లాయిస్ గ్రీవెన్స్



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** ఈనెల ఫిబ్రవరి 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఫిబ్రవరి మూడవ శుక్రవారం, ఎంప్లాయిస్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు.

## ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తాం :

### ప్రజా దర్బార్ లో నుడా చైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త –వైద్యం** కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరక్కుండా.. వారి సమ స్యలను పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. 40వ డివిజన్ లో జరిగిన ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు పాల్గొన్నారు.. స్థానిక ప్రజల నుంచి ఆయన వినతి పత్రాలను అందుకున్నారు.. ఇల్లు, ఇళ్ల స్థలాలతో పాటు పెన్షన్ కు సంబంధించి అర్జీలు వచ్చినట్లు వివరించారు.. కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి స్పాట్ లోనే పరిష్కరించినట్లు వివరించారు. మిగిలిన వాటిని కూడా మంత్రి నారాయణ దృష్టికీ తీసుకెళ్తామని అన్నారు.. ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజా దర్బార్ పేరుతో మంత్రి పొంగూరు నారాయణ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. సిటీని నాలుగు క్లస్టర్స్‌గా విభజించి ఒక్కో క్లస్టర్ ను ఒక్కో అదనపు కమిషనర్ భాద్యతలు అప్పగించి నట్లు వివరించారు. సమస్యను ఎన్ని రోజుల్లో పరుస్కరిస్తామో బాధితులకు ఫోన్ చేసి చెప్పడంతో పాటు దాన్ని పరిష్కరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పెద్ద పెద్ద నగరాలకు పరితమైన ఎండ్ టుఎండ్ రోడ్లు మంత్రి నా రాయణ సహకారంతో నెల్లూరులో వేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి మంత్రి పెద్ద పీట వేస్తున్నారని.. ఇలాంటి ప్రజా నాయకుడ్ని తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో గతంలో చూడలేదన్నారు.. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కార్పోరేషన్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు గండవరం నాని, గండవరం గండవరం విశాలాక్షి , సునా, కుముద,టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు విషయంలో కల్తీ నెయ్యి వినియోగం ముమ్మాటికి నిజం

**- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే తెరపైకి అంబట్టి వ్యవహారం**



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త–విద్య** భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే తిరుమల తిరుపతి దేవస్ధాన ప్రసాదం లడ్డు విషయంలో కల్తీ నెయ్యిని వినియోగించారనేదని ముమ్మాటిని నిజమని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్‌లోని జనసేన నగం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ది సంక్షేమం, రెండూ కలగలిసిన పరిపాలన సాగుతుంటే ఓర్వలేక వైకాపా నాయకులు గతంలో వారు చేసిన గోర తప్పిదాలు బయటపడుతాయన్నా భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. భక్తుల మనోభావాలకు, విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన తిరుమల లడ్డును గత వైకాపా ప్రభుత్వం అసలు పాలేలేని, కలుషిత పామాయిల్, రసాయనాలు, వాటి కృత్రిక నెయ్యిని తయారు చేసి స్వామి వారి ప్రసాదంలో వినియోగించటం జరిగిందన్నారు. దర్యాప్తు సంస్ధలు కూడా ఇదే విషయాన్ని వారి నివేదికలో తెలియపరచటం జరిగిందన్నారు. గతంలో పరీక్షలు జరిపిన ఎన్‌డీడీబి జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యి వాడారని నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం చేపట్టిన చర్యలతో నిజానిజాలు వెలుగులోకి వచ్చాయని, దోషులు ఎవరో తెలిసిందన్నారు. తమ ప్రభుత్వంలో ఇంతటి గోరానికి పాల్పడిన వారిని ఉపేక్షించబోయన్నారు. నిందితులనుచట్టం ముందు నిలబెడతామన్నారు. నిజాలువెలుగులోని వచ్చేసరికి వైకాపా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడి అంబట్టి వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. వైకాపా అధినేత జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లను తమకు క్షమాపణ చెప్పాలని గోల చేస్తున్నారని, క్లీన్ చిట్ఎక్కడ వచ్చిందని ప్రశ్నించారు. లడ్డూల వ్యవహారంలో ఫెక్సీల గోల చేస్తున్న వైకాపా, గతంలో సిద్దం సబల్లో చంద్రబాబు, పవన్‌కళ్యాన్ బొమ్మలను పెట్టి మరీ కోటించిన సంగతి మరిచిపోయారా అని చురకలు అంటించారు. జగన్‌లకు బూతులు అంటేఎంతో ప్రీతి కరంగా ఉన్నాయని, అంబట్టి, కొడాలి నాని, వంశీ, రోజా పేర్నినాని, జోగి రమేష్‌లు బూతులు మాటాడుతుంటే ఆయనకు వినసొంపుగా ఉన్నటున్నాయన్నారు. మైనర్ బాలుడు మరణం విషయంలో నష్టపరిహారంలో సంగం డిమాండ్ చేసిన అంబట్టి ఆ ప్రాంతంలో టైగర్ ఎలా అయ్యారని దుయ్యబట్టారు. జగన్‌కు రాష్ట్ర ప్రజలపై చిత్తశుద్ధి లేదని, ఉంటే అసెంబ్లీకి వచ్చి లడ్డూ వ్యవహారంలో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వైకాపా తీరు మార్చుకోకపోతే ఆ 11 సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లోరావని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరత్నం, శనివారపు అజయ్‌బాబు, చిత్తూరు రాము, భీమయ్య, సుమంత్, బిల్ల ఉదయ్‌కిరణ్, నితీష్, శ్రీనివాసులు, గంగిశెట్టి నరసింహ, మహేష్, వరలక్ష్మీ, మల్లిక, భాను తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నగరంలో శ్రీ శ్రీనివాసలక్ష్మీ నరసింహుని సుదర్శనయాగం



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక వేమాలశెట్టి బావి ప్రాంతంలో మునుపెన్నడూ లేని రీతిలో నేటి నుండి మూడురోజుల పాటూ శ్రీ శ్రీనివాస లక్ష్మీ నరసింహస్వామి సుదర్శన యాగాన్ని వైభవంగా నిర్వహించనున్నామని పివిఎస్ఎస్.కృష్ణాఆదిత్య ఆచార్ముల స్వాములు పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీ వెంకట సర్వసిద్ది కాల లక్ష్మీనరసింహ పీఠం ఆధ్వర్యంలో దర్గామిట్టలోని వేమాలశెట్టి బావి,శ్రీరామస్థూపం ప్రాంతంలో నాలుగురోజులపాటూ యాగం చేపట్టనున్నామన్నారు.ఈ యాగంలో ప్రధాన దేవతా మూర్తులైన వెంకటేశ్వరస్వామి, నరసింహస్వామి, సుదర్శన స్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, కాలభైరవ, చండీ, దుర్గాదేవి దేవతల యాగాలను సైతం గావించటం జరుగుతుందన్నారు. 164మంది దేవతామూర్తుల మూల మంత్రాలతో నాలుగురోజులు ఈయాగం జరుగుతుందని, నగరంలోని ప్రజలు అందరూ ఈ యాగంలో పాల్గొని సకల దేవల కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అనంతరం యాగానికి సంబందించిన గోడ ప్రత్తులను ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం గోపూజ, విశ్వక్సేన పూజ, ప్రత్యేక పూజలు గావించారు. అలాగే శుక్రవారం 114 అన్నీ కుండలముల్లో అగ్ని ప్రతిష్ట, శ్రీనివాస కళ్యాణం, పుష్పయాగం, చేపట్టనున్నారు. రాజరాజేశ్వరి ఫెస్టివల్ కమిటి మాజీ అధ్యక్షులు అలహరి విజయ్‌కుమార్, వేద పండితులు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట స్దాయి కుస్తీ పోటీలకు కోట గురుకులం విద్యార్దులు



**కోట,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** నెల్లూరు ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోషియేన్ ఆధ్వర్యంలో చిల్లకూరు గురుకులం పాఠశాలలో జరిగిన జిల్లా స్దాయి కుస్తీ పోటీల్లో కోట ( ఎస్‌సి) విద్యార్దులు తమ సత్తా చాటారు.20 మంది విద్యార్దులు వివిధ కేటగిరిల్లో రాష్ట స్దాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎ.వెంకటేశ్వర్లు (ఎ.వి.ఎల్) చెప్పారు. ఆమేరకు ఎంపికైన విద్యార్దులకు గురువారం అభినందించారు. అదే విధంగా విద్యార్దులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్, రాజకుమార్, పిఇటి రమణయ్యలను సన్మానించారు. విద్యార్దులు ఈ నెల 5 నుంచి 8 వరకు చిత్తూరులో జరగే రాష్ట స్దాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. తమ విద్యార్దులు కేవలం చదువులోనే కాకకుండా క్రీడా రంగంలో కూడా చక్కని ప్రతిభ కనపరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అక్కడు కూడా తమ విద్యార్దులు రాష్ట స్దాయిలో విజేతలగా రాణిస్తారని పిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మదరసాలో ఖురాన్ పఠన పోటీలు



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త–విద్య** గురువారం నగరంలోని దారుల్ ఉమ్‌లూమ్ రెహ్మానియా మదరసాలో మత పెద్దలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్దులకు ఖురాన్ పఠన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు , మదీనా వాచ్‌గ్రూప్ అధినేత ఇంతియాజ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసి శాలువాలతో సత్కరించారు. మాట్లాడుతు దైవ గ్రంధంను విద్యారులు బాగా నేర్చుకుని మంచి మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి దేవుని కళ్యాణం

**- ఘనంగా హోమ కార్యక్రమాలు**





**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** :కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని కాటంరెడ్డి రామచంద్రారెడ్డి నగర్‌లో వెలసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి దేవుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రాత:కాలమునే గణపతి దేవునికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధి బుద్ధి సమేత వినాయకునికి వివిధ పరిమళ పుష్పాలతో స్వర్ణ ఆభరణాలతో అందంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ గణపతి దేవుని కళ్యాణ కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. ఈ కళ్యాణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గొట్టిగుండాల మహేష్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు గోపాలయ్య, కృష్ణయ్య, నిరంజన్, హేమంత్ యాదవ్, దాసరి శ్రీనివాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సంకటహర చతుర్థీ



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంనేయ స్వామి దేవస్థారంలోగురువారంసంకటహర చతుర్థీ పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వెలసి ఉన్న విఘ్నేశ్వరునికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేక పూజలను ఘనంగ చేపట్టారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే అత్యుత్తమ సబ్‌బ్రాంచ్ కావలి రెడ్‌క్రాస్



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే అత్యుత్తమ సబ్‌బ్రాంచ్ కావలి రెడ్‌క్రాస్ అని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖ ఛైర్మెన్ వైడి.రామారావు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మెన్ వైడి.రామారావు, వైస్‌ఛైర్మెన్ పి.రామచంద్రరాజు, కోశాధికారి డాక్టర్ డి.శ్రీహరిరావు కావలి సబ్‌బ్రాంచ్‌ను గురువారం సందర్శించారు. నిర్మాణంలో ఉన్న కాన్సర్‌నిర్ధారణ కేంద్రం ఐ బ్యాంకు, హోమ్ నర్సింగ్, యోగ కేంద్రం భవనాలను పరిశీలించారు. అనంతరం కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు మరియు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా బాధితులకు నాణ్యమైన సేవలు అందించేందుకు అర్హులైన వారికి బోన్‌మారో మార్పిడి అపరేషన్లు నిర్వహించేందుకు బెంగుళూరుకు చెందిన సంకల్ప ట్రస్ట్ ఒప్పందం కుదర్చుకున్నామని జిల్లా కేంద్రం కానప్పటికి తలసేమియా డే కేర్ సెంటర్‌ను ఆ యంఒయులో చేర్చామని తెలిపారు. కావలికి మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రెడ్‌క్రాస్‌లో రాజకీయాలకు తావు లేదని రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలలో పదవులు ఉన్న వారిని తొలగించామని అన్నారు. రెడ్‌క్రాస్ మూల సిద్ధాంతం ప్రకారం తటస్థంగా సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన రాష్ట్ర రెడ్‌క్రాస్ రతసారదులను కావలి పాలకమండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. కావలి భూరి విరాళాలు అందజేసి బచ్చు వీరాస్వామి, పచ్చిపులుసు వెంకన్నలను సత్కరించారు. అనంతరం కావలి ఆర్డీఓ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.నస్నీవంశీక్రిష్ణను సత్కరించి కావలి రెడ్‌క్రాస్ ద్వారా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, ఛైర్మెన్ డి.రవిప్రకాష్, వైస్‌ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి, కోశాదికారి ఆరికట్ల మదుసూదన్‌రావు, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## పైడిమిట్ల కరుణకుమారిని పరామర్శించిన డిఎస్‌పి శ్రీధర్



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బోగోలు మండలం, వీఎన్‌ఆర్‌పేటలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్న పైడిమిట్ల కరుణకుమారి దాడి ఘటనలో గాయపడి నెల్లూరు నారాయణ వైద్యశాల నందు చికిత్స పొందుతున్న సందర్భంగా గురువారం కావలి డిఎస్‌పి పి.శ్రీధర్ అమెను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితులు గురించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కో రడం జరిగింది.

## జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలో రవి పాఠశాల విద్యార్ధుల ప్రతిభ



**వింజమూరు, ఫిబ్రవరి 5, ప్రభా తవార్త** అపస్మా ఆధ్వర్యంలో నెల్లూరులో బుధవారం జరిగిన జిల్లా స్థా యి ప్రతిభా పరీక్షలలో వింజమూ రులోని రవి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. జిల్లా వ్యాప్తంగా 143 ప్రైవేటు పాఠశాలల నుండి 450 మంది విద్యార్థులు ఈ ప్రతిభ పాటవ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ పో టీ పరీక్షలో రవి పాఠశాలకు చెందిన బెల్లం విధులాక్షిత 12వ ర్యాంకును భూమిరెడ్డి లౌక్య22వ ర్యాంకును సాధించి తన ప్రతిభను చాటారు. ఈ విద్యార్థులను పాటశాల యాజమాన్యం గుండా శ్రీనివాసరావు, నూతలపాటి మహేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో గొప్ప పోటీ పరీక్షలలో పాల్గొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆశీర్వదించారు.

## ఉపాధి హామీ చట్టాని పునరుద్ధించాలి: సిపిఎం డిమాండ్



**కొడవలూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దం చా లని కొడవలూరు మండల సిపిఐఎం నాయకులు అల్లూరు, విడవలూరు కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేప ట్టి నినాదాలతో తహశీల్దార్, ఎంపీ డీవో కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పద్ధతుల్లోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునవర్ధించాలి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూలీలకు పనులు కల్పించాలని, చేసిన పనులకు కూడా వేతనాలు అందలేదని ఆరోపించారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల తీరును మార్చుకోవాలని మండి పడ్డారు. అనంతరం ఎంపీడీవో సుబ్బారావుకు, తాహశీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు అశ్విన్, ప్రసన్నలకు వినతి పత్రం అందజేశారు. గోనె దయాకర్, మా భాష, భూలోకం కాంతారావు, సి ఐ టి యు మండల కార్యదర్శి నరసింహ, వడ్లపూడి నరసయ్య, బెల్లంకొండ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓవెల్ 14లో ఘనంగా ఫేర్వల్ డే వేడుకలు



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త–విద్య** నగరం లోని స్థానిక పొదలకూరురోడ్డులోని ఓవెల్ 14 పాఠశాలలో గురువారం 2025,26 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్దులకు ఫేర్వ లీడే వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకల్లో విద్యాసంస్ధల చైర్మన్ రంగిశెట్టి వేణు , సిఈఓ ఆర్.ప్రమీలలు ముఖ్య అతిధులుగా పా ల్గొని మాట్లాడారు. విద్యార్దులు చదువుతో పా టూ కమ్యునికేషన్ స్కిల్స్‌తో పాటూ వ్యక్తిగత క్రమశిక్షణను కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో రాణించి నప్పుడే ఉన్నత శికరాలకు చేరుతారన్నారు. అ నంతరం విద్యా ర్దులు వివిధ వేషదారణలతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకటుకున్నాయి. సంస్ధ జిఎం ఎం. మహదేవయ్య, ఈ డిబాలు,డిజిఎం రఫీ, శ్రీనివాసులు,అశోక్ , రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జెఏసీ (అమరావతి) రాష్ట సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయి స్ అసోసియేషన్ (ఏపి జేఏసి అమరావతి) కార్యదర్శిగా ఏపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అం డ్ఫైర్ సర్వీసెస్ రాష్ట్ర అధ్య క్షులు కె. చంద్రశేఖర్ ఏకగ్రీ వంగా ఎన్నికైయ్యారు. గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపి జేఏసి అమరావతి కార్యవర్గ ఎన్నిక జరిగింది. అందులో భాగంగా నెల్లూరు జిల్లాకు చెందిన కె. చంద్రశేఖర్‌ను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. చంద్రశేఖర్‌కు జిల్లాకు చెందిన అగ్నిమాపక, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై నిర్లక్ష్యం ప్రమాదకరం

**- గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల హెచ్చరిక**
**- నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ మనోజ్ కుమార్**



**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త –వైద్యం** నేటి వేగవంతమైన జీవనశైలిలో మనం ఎక్కువగా నిర్లక్ష్యం చేస్తున్న అంశం జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం, పొట్ట నొప్పి, గ్యాస్, ఆమ్లత్వం వంటి లక్షణాలను చాలా మంది సాధారణ సమస్యలుగా భావిస్తారు. అయితే గ్యాస్ట్రో ఎంటరాలజిస్టుల దృష్టిలో ఇవి లోతైన వ్యాధులకు ప్రారంభ సంకేతాలు కావచ్చు. ప్రస్తుతం గ్యాస్ట్రో విభాగంలో ఎక్కువగా కనిపిస్తున్న వ్యాధులలో గ్యాస్ట్రైటిస్, అసిడిటీ, పేగు ఇన్‌ఫెక్షన్లు, గ్యాస్ట్రో ఇసోఫేజియల్ రిఫ్లక్స్ డిసీజ్ ప్రధానమైనవి. ముఖ్యంగా యువతలో కూడా ఈ సమస్యలు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. గ్యాస్ట్రో వ్యాధులకు ప్రధాన కారణాలు అసమయ భోజనం, ఫాస్ట్ ఫుడ్ అలవాటు, అధిక కాఫీ– టీ వినియోగం, మద్యం, పొగతాగడం, దీర్ఘకాలిక ఒత్తిఇ, నిద్రలేమి, అంతే కాకుండా వైద్యుల సలహా లేకుండా తీసుకునే నొప్పి నివారక మందులు, యాంటీబయోటిక్స్ జీర్ణవ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయి. గ్యాస్ట్రో సమస్యలను నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక అల్సర్లు, రక్తహీనత, కాలేయ నష్టం, పేగు రక్తస్రావం, క్యాన్సర్ ప్రమాదం కూడా పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే లక్షణాలు కొనసాగు తున్నప్పుడు ఎండోస్కోపీ, అల్ట్రాసౌండ్, లివర్ ఫంక్షన్‌టెస్టులు వంటి పరీక్షలు చేయించుకోవడం అవసరం.

గ్యాస్ట్రో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమయానికి భోజనం, ఫైబర్ అధికంగా ఉన్నఆహారం, పెరుగు వంటిప్రోబయోటిక్స్ తగినంత నీరు, రోజు వారి వ్యాయామం అవసరం, పొట్ట నొప్పి, తరచూవాంతులు, బరువు తగ్గడం,మలంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే గ్యాస్ట్రో ఎంటరా లజిస్టును సంప్రదించాలి. సమయానికి నిర్ధారణ, సరైన చికిత్సలో చాలా గ్యాస్ట్రోవ్యాధులనుపూర్తిగా నియంత్రించ వచ్చుని వైద్యులు సూచిస్తున్నారు .

## ఎమ్మెల్యేచే రూ. 5.65 లక్షలతో సీ ఫుడ్ పరిశ్రమ గదులకు శంకుస్థాపన



**చిల్లకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** చిల్లకూరు మండలంలోని రెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీ ఫుడ్ టాస్క్ ఫోర్స్ పెన్వర్ ప్రొ డక్ట్స్ లిమిటెడ్ పరిశ్రమ 5,65,000 రూపా యల వ్యయంతో అదనపు గదుల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. పాశం సునీల్ కుమార్, పెంచలకోన ఆలయ మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులు అద్భుతంగా పల్లె వాతావరణం తగ్గట్టుగా పాటలకి డాన్సులు వేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు పెన్వర్ ప్రొడక్ట్ లిమిటెడ్ కంపెనీ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠ శాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యా ర్థులకు మంచి మార్కులు వస్తున్నాయని, పిల్లలందరూ చక్కగా చదువుకుని మంచి మార్కులు సాధించి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కంపెనీ డైరెక్టర్లను పాఠశాల సిబ్బంది ఘన ంగా సన్మానించారు. అనంతరం అన్నం రెడ్డి రమేష్ రెడ్డిని ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు గ్రామంలో వందమంది గ్రామస్తులు పార్టీ కండువ కప్పుకున్నారు. దీంతో ఆ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరికొంత బలం చేకూరింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, పెన్వర్ కంపెనీ డైరెక్టర్లు పిలిప్స్ థామస్, గంట మధు కృష్ణ, నాయకులు పట్టాభి రామిరెడ్డి, సీపీ రామచంద్రరావు, ఆబాక రమణారెడ్డి, గుండాల లీలావతి, తిరు పతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి, సిఐ కిషోర్ బాబు, మన్నె సూర్యానా రా యణ, కీరవాణి, కోటి, ఎం.ఇ.ఓ రావూఫ్, హెచ్ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలోనే కొనసాగించాలి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ, అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్‌లు మాట్లాడారు. దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడం కోసం ఉపాధిని గ్రామీణ ప్రజలకు అందించడం కోసం కమ్యూనిస్టుల ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వ హయాంలో 2005లో భారత జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉపాధి హామీ చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు పని లేక కుటుంబాల కుటుంబాలుగా వలసలు వెళ్ళేటటువంటి పరిస్థితిని అరికట్టడానికి ఉపాధి హామీ చట్టం ఎంతగానో గడచిన సంవత్సరాలలో ఉపయోగపడిందని అన్నారు. తక్షణమే భారత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని మహాత్మా గాంధీ పేరును యధాప్రకారం నుంచి పట్టణ ప్రాంతాలలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ బి, కే పెంచల నరసయ్య,షేక్ అబ్దుల్ అజీజ్, నాయకులు పి సూర్యనారాయణ, కే సతీష్, బీపీ నరసింహ, కే పద్మ, మూలం ప్రసాద్, చిరంజీవి,అల్లంపాటి శ్రీనివాసుల రెడ్డి, ఏమేలు, ఫయాజ్, సుధాకర్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డ్రేనేజీ ఏర్పాటుకు సర్వే



**వింజమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** వింజమూరు పటణంలో నూతన డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు ఎంపీపీ వనిపెంట హైమావతి శ్రీకారం చుట్టారు. గురువారం వింజమూరు మెయిన్ రోడ్డు గ్రంధాలయ సమీపంలోని నుండి గంగమిట్టలోని ఆర్యవైశ్య బజారు వరకు సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ డ్రైనేజీని నుడా ఏఈ మనోహర్ రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మసూద్, పీఆర్ఏఈ మండల సర్వేయర్ రవి, డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కే.రామారావు పేర్కొన్నారు. గురువారం సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షులు గురజాల గోపిల మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మంచాల శ్రీనివాస్ నాయుడు, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, మాజీ సొసైటీ డైరక్టర్ కర్ణం శ్రీనివాసులు నాయుడు పరిశీలించారు. సుమారు 7 అడుగుల వెడల్పుతో సుమారు కిలోమీటరు దూరం ఈ కాలువ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వింజమూరు మండలంలో పర్యటన సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రైనేజీ అని గుర్తించి అప్పట్లోనే తాను ఎమ్మెల్యేగా ఎన్నికైతే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు బయటకు తరలించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వింజమూరు పట్టణంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను దృష్టిలో ఉంచుకుని నుడా ద్వారా మంజూరైన సుమారు 87 లక్షల రూపాయలు మరో 30 లక్షలు పైచిలుకు మండల పరిషత్ నిధులను వినియోగించి ఈ డ్రైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో పట్టణంలోని అన్ని డ్రైనేజీలు ఏర్పాటు చేసి ప్రధాన డ్రైన్‌కు అనుసంధానం చేసి మురుగునీరు బయటకి తరలించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాటం రమణారెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిద్దివిఘ్నేశ్వరస్వామి వారికి నక్షత్ర హారతి



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** సంకట చతుర్దశి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ సిద్దివిఘ్నేశ్వరస్వామి వారి సన్నిధిలో చతుర్ది ప్రదోషకాల అభిషేకం నిర్వహించారు. సుగంద పరిమళ పత్రపుష్ప పంచామృత అభిషేక ద్రవ్యములతో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి నక్షత్ర హారతి నిర్వహించారు.మహిళలు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమీటి ఛైర్మన్ గాదంశెట్టి చెంగలరావు,కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

